




27న టెన్త్ టాపర్లకు జిల్లాస్థాయి సన్మానం : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

టెన్త్ ఇంటర్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన ప్రభుత్వ విద్యార్థులకు 25న నియోజకవర్గ స్థాయిలోనూ, 27న జిల్లాస్థాయిలోనూ సన్మానం చేయనున్నట్లు కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి తెలిపారు. గురువారం మధ్యాహ్నం విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ సంబంధిత కార్యదర్శులు, అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులతో, ఆర్ఐఒలతో వర్చువల్ విధానంలో మాట్లాడారు. టెన్త్, ఇంటర్మీడియట్‌లలో మెరుగైన ఫలితాలు సాధించి టాపర్లుగా నిలిచిన విద్యార్థులను, పాఠశాల యాజమాన్యాన్ని సన్మానం చేసే కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి సంబంధిత అధికారులతో కలిసి కలెక్టరేట్‌నుంచి పాల్గొన్నారు. ప్రభుత్వ విద్యాలయాల్లో చదివి మెరుగైన ఫలితాలు సాధించిన టాపర్ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, పాఠశాల యాజమాన్యాన్ని సన్మానం చేసే కార్యక్రమాలను నియోజకవర్గ స్థాయిలో ఈనెల 25న, జిల్లాస్థాయి కార్యక్రమాన్ని 27న, రాష్ట్రస్థాయిలో ఈనెల 31న నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

జిల్లా స్థాయిలో మొదటి, రెండవ, మూడవ స్థానంలో ఎస్ఎస్‌సీలో టాపర్లుగా నిలిచిన వారికి నగదు ప్రోత్సాహకాలు వరుసగా రూ. 50వేలు, రూ. 30వేలు, రూ.10వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే ఇంటర్మీడియట్ లో ప్రతిభ కనబరచిన వారికి బహుమతులు, సన్మానం ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి విశ్వనాథ్ నాయక్, డిప్యూటీ డిఈఓ రఘురామయ్య తదితరులు పాల్గొన్నారు.



'జగనన్నకు చెప్పాం..!' ఏం చేస్తారో చూద్దాం..!

- 'అమ్మచెరువు'కు దారి చూపండి
- దీర్ఘకాలికంగా చెరువుకట్టే రహదారి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం అమ్మచెరువు గ్రామానికి సరైన దారి సౌకర్యం లేక గ్రామస్తులు అగచాట్లు పడుతున్నారు. తరతరాలుగా చెరువు కట్టనే ప్రధాన రహదారిగా వాడుకుంటూ ప్రమాదాల బారినపడుతున్నారు. శాశ్వత రోడ్డుకోసం ఏళ్ల తరబడి అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతున్నా బుట్టదాఖలవుతున్న పరిస్థితి. ఈ చెరువు కట్ట గుంతలమయమై ఏమాత్రం అజాగ్రత్తగా వాహనం నడిపినా పక్కనే ఉన్న చెరువులో పడిపోయే దుస్థితి. ఇప్పటికే ఈ రోడ్డును నిర్మించాలని ఎంఎల్ఎ బియ్యపు మధుసూదన్‌రెడ్డికి, ఎంపి గురుమూర్తికి, ఉన్నతాధికారులకు అనేకమార్లు వినతిపత్రాలు పంపించినా పట్టించుకున్న దాఖలా లేదు. నిధులు రావడం, వెనక్కి వెళ్లడం తప్ప రహదారి నిర్మించిన పాపాన పోలేదన్న ఆవేదన ఆ గ్రామస్తుల్లో నెలకొంది. తాజాగా ఆ ఊరి గ్రామస్తుడు వందవాసి నాగరాజు 'జగనన్నకు చెబుదాం' ఫోన్ నంబర్‌కు ఫోన్ చేసి రహదారి నిర్మాణం చేపట్టాలని, దీర్ఘకాలికంగా ఎవరూ పట్టించుకోలేదని వాపోయారు.

ఏర్పేడు-వెంకటగిరి జాతీయ రహదారి జీకే పల్లి క్రాస్ నుంచి సరిగ్గా అమ్మ చెరువు గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరం. అమ్మచెరువు గ్రామంలో సుమారు 50 కుటుంబాల వారు నివాసం ఉంటున్నారు. ఈ గ్రామానికి వెంకటగిరి జాతీయ రహదారి నుంచి చెరువుకట్టే ప్రధాన మార్గం. రాత్రిళ్ళ చెరువు కట్టపై ప్రయాణిస్తూ అదుపుతప్పి పడి గాయాలపాలైన వారు చాలామందే ఉన్నారు. అమ్మచెరువు గుండానే అమ్మచెరువు, పాతగుంట గ్రామాలకు చేరుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో చెరువుకట్టపై ప్రయాణిస్తూ తాము ప్రమాదాలకు గురవుతున్నామనీ, ముఖ్యంగా అత్యవసర వైద్యం కోసం పట్టణం చేరుకోవాలంటే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని వాహనాలు నడపాల్సి వస్తోందంటూ సర్పంచ్ స్థాయి నుంచి ఎంపీ స్థాయి వరకు, పంచాయతీ అధికారి నుంచి జిల్లా కలెక్టర్ వరకు ఎన్నో సార్లు వినతులు సమర్పించారు. శాశ్వత రోడ్డు(సీసీ రోడ్డు)ను నిర్మించాలని ప్రాధేయపడినా బుట్టదాఖలు అవుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి కొత్తగా ప్రవేశ పెట్టిన 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమంలోనూ మరోసారి వినిపించారు. మరి జగనన్న అయినా అమ్మ చెరువుకు శాశ్వత రోడ్డును నిర్మిస్తారో..! లేదో..! చూడాలి మరి.

నేడు వాలంటీర్లకు వందనం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో ఈ నెల 19న శుక్రవారం వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని ఎస్వీ యూనివర్సిటీ శ్రీనివాస ఆడిటోరియంలో ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె వెంకటరమణ రెడ్డి గురువారం ఒక ప్రకటనలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరుసగా మూడో ఏడాది వాలంటీర్లకు సన్మాన కార్యక్రమం ప్రభుత్వం చేపడుతోందని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న వాలంటీర్లను సత్కరించి నగదు బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలోని ఎస్వీ యూనివర్సిటీ శ్రీనివాస ఆడిటోరియంలో ముఖ్యమంత్రి ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించే విధంగా ఏర్పాటుతో ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు పాల్గొననున్నారని తెలిపారు. జిల్లాలో సేవా మిత్రలు 10,751, సేవ రత్నాలు 215, సేవా వజ్రాలు 35 మంది వంతున మొత్తం 11,001 మంది వాలంటీర్లకు వారు అందించిన ఉత్తమ సేవలకు సత్కారాలు అందుకోనున్నారని తెలిపారు.

విజయమే లక్ష్యంగా 'సిక్సర్లు'

పోటాపోటీగా తలపడిన జట్లు

ప్రజాశక్తి - క్యాంపస్

క్రికెట్ బ్యాట్ చేత బట్టి విజయమే లక్ష్యంగా పరుగులు తీస్తున్నారు గ్రామీణ క్రీడాకారులు. తుమ్మలగుంట వేదికగా గత ఐదు రోజులుగా జరుగుతున్న వైఎస్ఆర్ గ్రామీణ క్రికెట్ టోర్నమెంట్ (చంద్రగిరి ఐపీఎల్)లో క్రీడాకారులు గెలుపు కోసం పోరాడుతూ బంతులను బౌండరీలు దాటిస్తున్నారు. బ్యాట్స్ మెన్స్ పరుగుల వర్షం కురిపిస్తూ ఆద్యంతం ఉత్కంఠతకు తెర లేపారు. గురువారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన మ్యాచ్ లు సాయంత్రం 6 గంటల వరకు సాగాయి.

13 గ్రౌండ్లలో 52 మ్యాచ్ లు ...

వైఎస్ఆర్ క్రీడామైదానంలో ఏర్పాటు చేసిన 16 గ్రౌండ్లలో 13 గ్రౌండ్లు క్రీడాకారులతో నిండుతున్నాయి. ఒక్కో గ్రౌండ్‌లో నాలుగు మ్యాచ్‌లు చొప్పున 52 మ్యాచ్‌లు నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్క క్రీడాకారునికీ మెడల్స్, సర్టిఫికెట్ లను అందించారు. ఆట ప్రారంభం సమయంలో చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి క్రీడాకారులు అందరికీ కిట్లు పంపిణీ చేశారు. విజేతలకు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు.

పాకాల మండలం కూరపర్తి వారి పల్లికి చెందిన క్రీడాకారుడు మల్లికార్జున 15 బంతులకు 72 పరుగులు సాధించి అజేయంగా నిలిచాడు. బ్యాట్ చేతబట్టి పది సిక్స్ లు మూడు ఫోర్లుతో బంతులను బౌండరీలు దాటించి మెరుపులు మెరిపించాడు. అంతేకాక



వరుసగా ఆరు బంతుల్లో ఆరు సిక్స్ లు కొట్టి జట్టును విజయం వైపు నడిపించాడు. పది ఓవర్లుకు 201 పరుగుల సాధించి అందరి చేత శభాష్ అనిపించుకున్నారు. టోర్నీ ప్రారంభం నుంచి గ్రామీణ ప్రాంత క్రీడాకారులు చిచ్చర పిడుగుల్లా దూసుకుపోతూ పరుగుల పరంపరను యధా విధిగా కొనసాగిస్తున్నారు.

జిల్లా రెవెన్యూ అధికారికి అదనపు బాధ్యతలు

తిరుపతి టౌన్ : తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ డీకే బాలాజీ వ్యక్తిగత కారణాలపై ఈ నెల 18 నేటి నుండి 31 వరకు సెలవులో వెళ్ళినందున ఈ సెలవు కాలంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్ రావు జేసీ పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తారని జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

ఎస్వి జూపార్కు సందర్శన

ప్రజాశక్తి-తిరుపతి సిటి

వివిద రాష్ట్రాలకు చెందిన సుమారు 500 మంది ఎన్‌సిసి కెడిట్లు గురువారం తిరుపతి సమీపంలోని శ్రీవెంకటేశ్వర జంతు ప్రదర్శన శాల (ఎస్వి జూ పార్కు)ను సందర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ లైప్ స్టయిల్ ఫర్ ఎన్వరాన్‌మెంట్ అనే కార్యక్రమంలో బాగంగా ఒరిస్సా, మహారాష్ట్ర, కేరళ, తెలంగాణ, తమిళనాడుకు చెందిన సుమారు 500 మంది ఎన్‌సిసి కెడిట్లు జూపార్కును సందర్శించారు. ఈ సందర్భంగా వారికి వివిద అంశాలపై స్తానిక అధికారులు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్‌ను కలెక్ట్ చేయడం, సిగ్నేచర్ క్యాంపేన్, సైకిల్ క్యాంపేన్, గాజు బాటల్స్‌ను వాడడం, వెదురు చెత్త బుట్టలు ఏర్పాటు చేయడం, క్లాత్ బ్యాగ్స్‌ను వాడడం, తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జూన్ 5వ తేది వరకు కొనసాగుతుంది.



హోంగార్డు కుటుంబాలకు చేయూత

ప్రజాశక్తి-తిరుపతి సిటి

విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఐదుగురు హోంగార్డు కుటుంబ సభ్యులకు తమ సహచర సిబ్బంది చేయూతలో భాగంగా ఆర్థిక సహాయం అందజేశారు. ఒక్కక్కరికి 5 లక్షల చొప్పున, మొత్తం 25 లక్షల రూపాయలు ఎస్‌పి పరమేశ్వరరెడ్డి చేతులు మీదుగా అందించారు. స్థానిక ఎస్‌పి కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన హోంగార్డ్సుల కుటుంబ సభ్యులకు ఒక్కరోజు వేతనాన్ని ఆర్థిక సహాయంగా అందించి, తోటి హోంగార్డులు తమ ఉదార స్వభావాన్ని చాటుకున్నారన్నారు. మంచి మనసుతో మంచి కార్యక్రమానికి ముందుకు వచ్చిన హోంగార్డ్స్ అందరికీ కతజ్ఞతలు తెలియజేశారు. తన నుండి ఎలాంటి సహాయమైనా చేయడానికి సిద్దంగా ఉన్నానని, తన పరిధిలో ఉన్న ఎటువంటి సహాయమైనా హోంగార్డ్ సంక్షేమంలో భాగంగా తప్పకుండా అందిస్తానని అన్నారు. అకాల మరణం చెందిన ఐదు మంది హోంగార్డుల కుటుంబాలలో ముగ్గురికి ఇప్పటికే కారుణ్య నియామకాల ప్రక్రియ ప్రకారం హోంగార్డు ఉద్యోగాన్ని ఇచ్చామని, మిగిలిన ఇద్దరి కుటుంబ సభ్యులకు కూడా సాంకేతికపరమైన సమస్యలను పరిష్కరించి, త్వరితగతిన వారికి న్యాయం చేస్తానని తెలిపారు. ఇటీవల కాలంలో విధినిర్వహణలో చనిపోయిన ఐదు మంది హోంగార్డుల కుటుంబ సభ్యులైన 1. పి.మంజుల వారి కుమార్తె విష్ణుప్రియ, 2. బి.సత్యం సతీమణి మాలతి, 3. యస్.విజయ్ కుమార్ సతీమణి వరలక్ష్మి, 4. గోవింద రెడ్డి సతీమణి నిర్మల, 5. మురగేషణ్ తల్లి నాగరత్నమ్మకి ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి అడ్మిన్ వెంకట్రావు, హోంగార్డ్ డి.యస్.పి డి.లక్ష్మణ్ కుమార్, ఏ.ఆర్ డి.యస్.పి చంద్ర శేఖర్, హోంగార్డ్స్ ఆర్.ఐ శ్రీనివాసులు, బాధిత హోంగార్డు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

రీ సర్వే ప్రక్రియ వేగవంతం చేయండి

తిరుపతి టౌన్ : రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని, జాతీయ రహదారుల భూసేకరణ, గృహ నిర్మాణాల స్టేజి కన్వర్షన్ ఉండేలా వేగవంతం చేయాలని, స్పందన గ్రీవెన్స్‌లను నాణ్యతతో పరిశీలించాలని, పర్యాటక శాఖకు చెందిన భూమి అలియనేషన్ త్వరితగతిన చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. సంబంధిత కార్యదర్శులతో కలిసి వర్చువల్ విధానంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్షించారు. తిరుపతి నుంచి కలెక్టర్‌కె.వెంకటరమణారెడ్డి, జేసీ శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించిన నేపథ్యంలో మండల, డివిజన్ స్థాయి అధికారులతో సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పంచాయతీ స్థాయి వరకు లాగిన్లు ఇస్తున్నామన్నారు. పిఎంఇజిపి గ్రామీణంపై దృష్టి సారించి వేగవంతం చేసి పురోగతి చూయించాలన్నారు. బాల్య వివాహాలు నివారణకు వివిధ స్థాయిలలో కమిటీల ఏర్పాటు, పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడీ వెంకటేశ్వర్లు, పర్యాటక అభివద్ధి కార్పొరేషన్ ప్రాంతీయ సంచాలకులు రమణ ప్రసాద్, జిల్లా సర్వే అధికారి జయరాజ్, జిల్లా పంచాయితీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి శంకర్ నారాయణ, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

త్రైమాసిక పన్నును రద్దు చేయాలి : ఎఐటియుసి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

రవాణా రంగంపై పెంచిన త్రైమాసిక పన్నును రద్దు చేయాలని కోరుతూ సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.రాధాకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం కరకంబాడి మార్గంలోని జిల్లా రవాణాశాఖ కార్యాలయం వద్ద ఏఐటియుసి టాక్సీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రవాణా రంగంపై త్రైమాసిక పన్నును 80 శాతం పెంచడంతో టాక్సీల పైన ఆధారపడ్డ వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కరోనా తర్వాత సరిగా కోలుకొని కార్మికులపై ఇంతటి భారాన్ని వేయడం భావ్యం కాదన్నారు. 12 కోట్ల రూపాయలు త్రైమాసిక పన్ను వసూలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం టాక్సీలపై ఆధారపడ్డ వారిని కోలుకోలేని పరిస్థితులకు నెట్టవేయబడుతుందన్నారు. ఏడాదికి 24 వేలుగా ఉన్నదాన్ని 30 వేలు చేయడం దారుణమన్నారు. జగనన్న వాహన మిత్ర ద్వారా డబ్బులు ఇలా ఇచ్చి అలా లాక్కోవడం ఏంటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వెంటనే త్రైమాసిక పనులు రద్దు చేయకపోతే వచ్చే నెలలో 4వేల మందితో తిరుపతి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి యన్ డి. రవి, రాజా, విశ్వనాథ్, శివ, టాక్సీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆర్ వి. రమేష్ పాల్గొన్నారు.

ఎన్నికల కమీషన్ గైడ్ లైన్స్ అనుసరించాలి : సిఇఒ

ప్రజాశక్తి -తిరుపతి టౌన్ భారత ఎన్నికల కమీషన్ సూచిస్తున్న గైడ్ లైన్స్ ను ఎప్పటికప్పుడు అనుసరించాల్సి ఉంటుందని ఇ.ఆర్.ఓ. నెట్ 2 .0 పై అవగాహన కలిగి ఉండాలని, గోడౌన్ల గుర్తింపు సేఫ్టీ మెజర్స్ తో ఉండాలని బెల్ కొత్త ఈ.వి.ఎం. లు జూన్ నుండి జిల్లాలకు రానున్నాయని ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా తెలిపారు. గురువారం మధ్యాహ్నం అన్ని జిల్లాల డి.ఈ.ఓ.లు, జిల్లా కలెక్టర్ లతో వర్చువల్ విధానంలో సమీక్ష నిర్వహించగా జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి, డి.ఆర్.ఓ. శ్రీనివాసరావు, ఎఈఆర్ఓ లు పాల్గొన్నారు. రేణిగుంట వద్ద భద్రతా ప్రమాణాలతో ఈ.వి.ఎం లు భద్రపరచడానికి గోడౌన్ల గుర్తింపు చేపట్టామని ఎన్నికల కమీషన్ నుండి అందుతున్న సమాచారం మేరకు ఎప్పటికప్పుడు ఓటర్ల జాబితాపై, ఎన్నికల విధులపై అధికారులతో సమన్వయము చేపట్టి పూర్తి అవగాహనతో నిర్వహించడం జరుగుతున్నదని తెలియజేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీనివాసులు, కోదండరామి రెడ్డి పాల్గొన్నారు.

19న ఘనంగా ఎన్టీఆర్ శతజయంతోత్సవాలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాలను 19న ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించనున్నట్లు తిరుపతి టిడిపి పార్లమెంటు అధ్యక్షుడు నరసింహ యాదవ్, తిరుపతి టీడీపీ అసెంబ్లీ ఇన్చార్జి మన్నూరు సుగుణమ్మ తెలిపారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యాదవ్ మాట్లాడుతూ ప్రపంచంలో ఉన్న హైందవలకు దేవత రూపం అంటే ఇలా ఉంటుంది అని అందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలకు సామాజిక సేవ వివిధ సేవా రంగాల్లో పేరుగాంచిన వారిని గుర్తించి వారికి జ్ఞాపికలు అందజేయడం జరుగుతుందన్నారు. సుగుణమ్మ మాట్లాడుతూ తిరుపతి ప్రాంతానికి ఎన్టీఆర్ కు అవినాభావ సంబంధం ఉందన్నారు. తిరుపతి తిరుమలలో అనేక నూతన సంస్కరణలను ఎన్టీఆర్ చేశారన్నారు. ఈ శతజయంతి ఉత్సవాలకు ఎన్టీఆర్ అభిమానులతో పాటు టిడిపి శ్రేణులు కూడా పెద్ద ఎత్తున తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు వుకా విజయ్ కుమార్, శ్రీధర్ వర్మ, మునిశేఖర రాయల్ పాల్గొన్నారు.

బీసీల బలోపేతానికి కృషి చేస్తా: తులసీదాస్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

రాష్ట్రంలోని బీసీలు అభ్యున్నతికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని టిడిపి శాలివాహన సాధికార సమితి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులుగా నియమితులైన ఆముదాల తులసిదాస్ ఓ ప్రకటనలో అన్నారు. ఇటీవల మంగళగిరి టిడిపి జాతీయ కార్యాలయంలో రాష్ట్ర టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారన్నారు. రాష్ట్రంలోని బీసీలను టిడిపి వైపు ఆకర్షించే విధంగా పనిచేస్తానని స్పష్టం చేశారు.

ప్రశాంతంగా ముగిసిన ఏపీఈఏపీ సెట్

ఛైర్మన్ ఆచార్య జి. రంగ జనార్ధన

ప్రజాశక్తి - క్యాంపస్

జెఎన్‌టియు అనంతపురం విశ్వవిద్యాలయం, ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత విద్యామండలి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించుచున్న ఏపీఈఏపీ సెట్ -2023 పరీక్ష నాలుగవ రోజు ప్రశాంతంగా నిర్వహించినట్లు చైర్మెన్ ఆచార్య జి. రంగ జనార్ధన, కన్వీనర్ ఆచార్య సి. శోభబిందు తెలిపారు. గురువారం ఉదయం, మధ్యాహ్నం జరిగిన పరీక్షలలో ఆంధ్రప్రదేశ్ లో మొత్తము 48,896 మంది విద్యార్థులు రిజిష్టర్ చేసుకోగా 46,494 మంది విద్యార్థులు హాజరయ్యారని, దాదాపు 95.09 శాతం హాజరయ్యారని తెలిపారు. అలాగే తెలంగాణలో 4,348 మంది విద్యార్థులు రిజిష్టర్ చేసుకోగా 3,582 మంది విద్యార్థులు హాజరయ్యారని, దాదాపు 82.38 శాతం మొత్తం రెండు రాష్ట్రాలలో కలిపి 53,244 మంది రిజిష్టర్ చేసుకోగా 50,076 మంది విద్యార్థులు హాజరయ్యారని, దాదాపు 94.05 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని వెల్లడించారు.

రీ సైక్లింగ్‌కు ఆర్ఆర్ఆర్ కేంద్రాలు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్



జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వ పట్టణాభివద్ధి, గహనిర్మాణ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో మేరీ లైఫ్-మేరా స్వచ్ఛ షహర్ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తిరుపతి నగరపాలకసంస్థ కమిషనర్ హరిత ఐఎఎస్ తెలిపారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం నగరంలోని స్వచ్ఛంద సంస్థలు, అపార్ట్మెంట్స్, స్కూల్స్, రెస్టారెంట్ల నిర్వాహకులతో కమిషనర్ హరిత ఐఎఎస్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో తన జీవితం, తన పట్టణం పర్యావరణం కోసం జీవన విధానంలో భాగంగా లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్ ప్రారంభించడం జరిగిందని, ఇందులో స్వచ్ఛ భారత్ మిషన్ వారు చేపట్టిన ఆర్.ఆర్.ఆర్, రెడ్యూస్ - రీసైకిల్ - రీయూజ్ ప్రక్రియకు ప్రజలను భాగస్వామ్యం చేయాలనే లక్ష్యంతో ఉపయోగపడే పాత దుస్తులు, బొమ్మలు, ప్లాస్టిక్, ఇతర వస్తువులను పెద్ద ఎత్తున సేకరించనున్నట్లు తెలిపారు. పాత వస్తువుల సేకరణ కోసం తిరుపతి నగరంలోని ముఖ్యప్రాంతాల్లో ఆరు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామన్నారు. స్థానికంగా ఉండే ప్రజలు, సంస్థలు చైతన్యవంతులై తమ వద్ద నిరుపయోగంగా ఉండి రీసైక్లింగ్‌కు ఉపయోగపడే వస్తువులను ఆయా కేంద్రాలలో అందజేయాలన్నారు. కరకంబాడి రోడ్ ట్రాన్స్‌పర్ స్టేషన్, బాలాజీకాలని ట్రాన్స్‌పర్ స్టేషన్, అన్నమయ్య సర్కిల్, ఫిష్ మార్కెట్ వెనకాల సచివాలయం, శ్రీనివాసం ప్రక్కన, ఇందిరామైదానం వద్ద ఏర్పాటు చేసిన ఆర్.ఆర్.ఆర్ కేంద్రాల్లో ప్రజలు తమకు ఉపయోగపడని వస్తువులను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సునీత, ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ శ్రీలేఖ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హరికష్ణ, శానిటరీ సూపర్ వైజర్లు చెంచెయ్య, సుమతి పాల్గొన్నారు.

రోడ్లపై చెత్త వేస్తే జరిమానా : కమిషనర్

నగరంలో ఎవరైనా రోడ్లపై చెత్త వేస్తే జరిమానాలు విధించాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. గురువారం తెల్లవారు జామున నగరపాలక సంస్థ పరిధిలోని 7, 8, 9 వార్డులకు సంబంధించిన మస్టర్ గది వద్ద హాజరు నమోదు పట్టికను పరిశీలించారు. అలాగే వార్డుల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. అలాగే 37 వ వార్డులోని గిరిపురం లో పర్యటించి తాగునీరు సకాలంలో వస్తున్నాయా, చెత్త బండి ఎన్ని గంటలకు వస్తోందని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఎక్కడైనా రోడ్లపై చెత్త వేస్తే వారికి జరిమానాలు విధించాలని అధికారులను ఆదేశించారు. అలాగే చెత్త వేస్తున్న ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పారిశుద్ధ్యం లోపిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. పారిశుద్ధ్య కార్మికులు అందరూ తప్పక హాజరు నమోదు చేయాలన్నారు. కమిషనర్ వెంట కార్పొరేటర్ బస్వా గీత, మునిసిపల్ ఇంజినీర్ వెంకట్రామి రెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హరికష్ణ, డి.ఈ.లు గోమతి, రవీంద్రా రెడ్డి, శానిటరీ సూపర్వైజర్ చెంచయ్య, టి.పి.ఎస్. శారదాంబ, తదితరులు ఉన్నారు.

నాడు- నేడు పనుల్లో నాణ్యత పాటించండి : కమిషనర్

నాడు- నేడు లో భాగంగా నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న పనుల్లో నాణ్యత పాటించాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. పట్నూలు వీధిలో గల ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న అభివద్ధి పనులను గురువారం కమిషనర్ పరిశీలించారు. నాడు నేడు లో చేస్తున్న అభివద్ధి పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పట్నూల్ వీధిలోని కూరగాయల మార్కెట్ ను పరిశీలించి పారిశుద్ధ్య పనులు మెరుగ్గా జరిగేలా చూడాలన్నారు. కమిషనర్ వెంట కార్పొరేటర్ బస్వా గీత, మునిసిపల్ ఇంజినీర్ వెంకట్రామి రెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హరికష్ణ, డిఈలు గోమతి, రవీంద్రా రెడ్డి, శానిటరీ సూపర్వైజర్ చెంచయ్య, టి.పి.ఎస్ శారదాంబ ఉన్నారు.

గుణశేఖర్‌కు అశ్వం అవార్డు



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: నారాయణవనం మండలం బ్రాహ్మణతాంగల్ గ్రామానికి చెందిన డాక్టర్ గుణశేఖర్ పుత్తూరు డిగ్రీ కళాశాలలో అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. ఈయన సేవలను గుర్తించి తెలంగాణలోని డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరం తెలంగాణ సారస్వత పరిషత్‌లో జరిగిన నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్, వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో అశ్వం అవార్డును అందించారు. ఈ సందర్భంగా ఆయన్ను ఘనంగా సత్కరించారు. డాక్టర్ మాస్ట్రో గజల్ శ్రీనివాస్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్.సి.కసిం, సినీ యాక్టర్ డాక్టర్.గౌతమ్ రాజు, డాక్టర్. సుదర్శన్, నేషనల్ ఛైర్మన్ రైట్ కమీషన్ డాక్టర్ రాజ్ కుమార్, వే ఫౌండర్ డాక్టర్ పైడి అంకయ్య చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ అవార్డుతో సమాజంపై మరింత బాధ్యత పెరిగిందని.. అవార్డు ఇచ్చిన టీమ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ గుణశేఖర్‌ను అధ్యాపకులు, ఉపాధ్యాయులు, పుత్తూరు వాసులు అభినందించారు.

విశ్రాంత ఉద్యోగి మృతికి నివాళులు



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పట్టణానికి చెందిన విద్యుత్ శాఖ విశ్రాంత ఉద్యోగి , గజేంద్ర మతిచెందడంతో నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి గాలి భానుప్రకాష్ భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట చిత్తూరు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు గంజి మాధవయ్య, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

మాతమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



ప్రజాశక్తి-గూడూరు రూరల్: అయ్యవారిపాలెం గ్రామంలోని మాతమ్మ కొలువు సందర్భంగా గురువారం గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి ప్రసాద్ రావు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు వెంకటకష్ణారెడ్డి, అట్ల హరికష్ణ, మనుబోలు సతీష్‌రెడ్డి, శంకరయ్య, రాజేష్, రాధాకష్ణయ్య, దర్శిగుంట కన్నయ్య, పరశురామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌కేఆర్ కళాశాలను పరిశీలించిన న్యాక్ బృందం



ప్రజాశక్తి-గూడూరు టౌన్ : గూడూరు పట్టణ పరిధిలోని ఎస్.కె.ఆర్ డిగ్రీ కళాశాలను గురువారం న్యాక్ బందం పరిశీలించింది. కళాశాల ఎన్. సి.సి విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. కళాశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన సరస్వతీ విగ్రహానికి పూజలు నిర్వహించారు. న్యాక్ బందం కళాశాలలోని వివిధ విభాగాలను సందర్శించి అధ్యాపకుల కషిని కొనియాడారు. కళాశాల విద్యార్థులతో సమావేశమై స్థితిగతులపై ఆరా తీశారు. పూర్వ విద్యార్థులతో సమావేశమై కాలేజీ అభివద్ధిపై చర్చించారు. వీరి వెంట కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, ఐక్యూ ఏసీ కో ఆర్డినేటర్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు చీరల పంపిణీ



ప్రజాశక్తి -కోట: స్థానిక పంచాయతీ కార్మికులకు శ్రీ శిరిడి అక్షయ సేవా సమితి నిర్వాహకులు అల్లం రమణయ్య గురువారం చీరలు, లుంగీలు అందించారు. ఆయన మాట్లాడుతూ తీవ్రంగా ఉండే ఎండలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులను చూడటంతో సాయం చేశానని తెలిపారు.

ఏబీఈఏ కార్యదర్శిగా రమేష్



ప్రజాశక్తి-పెళ్లకూరు: పెళ్లకూరు మండలంలో పాలచూరు వీఆర్వోగా పనిచేస్తున్న భూధనం రమేష్‌ను ఓజిలి, నాయుడుపేట, పెళ్లకూరు మండలాల తాలూకా స్థాయి, అఖిలభారత గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సెక్రటరీగా నియమించారు. దీంతో పెళ్లకూరు తహశీల్దారు రామయ్య, డిప్యూటీ తహశీల్దారు శ్రీనివాసులు, వీఆర్వోల జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటరమణ, కార్యదర్శి మురళీకష్ణ, పెళ్లకూరు మండల వీఆర్‌వోల అసోసియేషన్ ప్రెసిడెంట్ రవిచంద్ర అభినందించారు.

అమ్మవారి సేవలో గాలి భాను



ప్రజాశక్తి-నగరి: రూరల్ మండలంలోని క్రిష్ణరామాపు రంలో గురువారం జరిగిన జాతర మహోత్సవంలో నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ గురువారం పాల్గొన్నారు. ఆయనకు గ్రామస్థులు, గ్రామ పెద్దలు స్వాగతం పలికి అమ్మవారి తీర్థ ప్రసాదం అందజేశారు.

అందరి నోట 'ఇదేం ఖర్మ.. మన రాష్ట్రానికి'..!







ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: రాష్ట్రంలోని ప్రజలందరి నోట 'ఇదేం ఖర్మ.. మన రాష్ట్రానికి'..అన్న మాటనే ఉచ్ఛరిస్తున్నారని నగరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గాలి భానుప్రకాష్ అన్నారు. గురువారం పుత్తూరులో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ నిత్యావసర ధరలు, కరెంటు ఛార్జీలు, ఇంటి పన్నులు, చెత్త పన్నులు లాంటి సమస్యలు తెలియజేశారు. యువత ఉద్యోగాలు లేక ఆవేదన చెందుతున్నారని తెలిపారు. పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. మద్యపాన నిషేదం అని చెప్పి నాసిరకం మద్యం అమ్మి ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారని వాపోయారు. సామాన్య ప్రజలకు ఇసుక దొరకడం లేదని.. వైసీపీ నాయకులకు ఇసుక అక్రమ రవాణాతో డబ్బులు దండుకుంటున్నారని ఆరోపించారు. అధ్వానంగా ఉన్న రోడ్లతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటరీ వైస్ ప్రెసిడెంట్ గంజి మాధవయ్య, నింద్ర మండల పార్టీ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు, నగరి పట్టణ ప్రధాన కార్యదర్శి ఈఎన్ శ్రీనివాసన్, టీఎన్‌టీయూసీ రాష్ట్ర సెక్రటరీ కె.బాలాజీ, విజయపురం మండల ప్రధాన కార్యదర్శి బాబుయాదవ్, అశోక్, ప్రకాష్, నవీన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బుచ్చినాయుడుకండ్రిగ: సత్యవేడు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే హేమలత, ఇన్‌ఛార్జి హెలెన్ హేమలత గురువారం సుడిగాలి పర్యటన చేశారు. 'ఇదేం ఖర్మ.. మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో బుచ్చినాయుడు కండ్రిగలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం పెన్షన్లు తొలగించిందని, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని వాపోయారు.త్వరలో రానున్న ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి రానున్నారని.. అప్పుడు రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గూడూరు: గూడూరు నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లా నుంచి తొలగించి నెల్లూరు జిల్లాలో కలపాలని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ డిమాండు చేశారు. గురువారం ఆయన గూడూరులో నాయకులతో సమావేశమై మాట్లాడారు. ఒకటి, రెండో పట్టణాలను కలిపే రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్ పనులు పూర్తి చేయాలని కోరారు. గూడూరు పట్టణంలోని పెద్ద చెరువు అభివృద్ధి చేయాలని..పార్క్ ఏర్పాటు చేయాలన్నారు. ఆర్టీసీ బస్టాండు నుంచి చిల్లకూరు హైవే వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. నిమ్మ రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రకతి వైపరీత్యాల నుండి వాటిని పరిరక్షించేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు కొండూరు వెంకటేశ్వర్లు రాజు, చిల్లకూరు మండల పార్టీ అధ్యక్షులు ఉచ్చూరు వెంకటేశ్వర్లు రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు అబ్దుల్ రహీం, వెంకటేశ్వర్లు నాయుడు, లక్కు లక్కు కష్ణారెడ్డి, ఏసుపాక పెంచలయ్య, పార్లమెంట్ యువత ప్రధాన కార్యదర్శి బత్తిన ప్రణీత్ యాదవ్, నియోజకవర్గ యువత అధికార ప్రతినిధి వేముల సునీల్ పాల్గొన్నారు.

విప్పమానుపట్టెడలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు




ప్రజాశక్తి-రేణిగుంట: ప్రజలకు సేవ చేస్తున్న టాటా క్యాన్సర్ ట్రస్ట్‌కు కతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని విప్పమానుపట్టెడ సర్పంచ్ లక్ష్మీపతి రెడ్డి అన్నారు. గురువారం ఆయన ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను మండల ప్రజా పరిషత్ పాఠశాలలో నిర్వహించారు. సుమారుగా 100 మంది పాల్గొని పరీక్షలను చేసుకున్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోవిందరాజులు, ఎంఎల్‌హెచ్‌పీ, ఆశా వర్కర్, ఏఎన్ఎం, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎన్టీఆర్ విగ్రహం ప్రారంభం



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహాన్ని తిరుపతి–కరకంబాడి మార్గంలోని ఎగువ తిమ్మనాయుడుపాలెం వద్ద గతంలో పార్టీ శ్రేణులు ఏర్పాటు చేశాయి. అయితే తుఫాను, కాలువ నిర్మాణం కారణంగా విగ్రహాన్ని పక్కన పెట్టారు. అయితే ఇప్పుడు ఆయన శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని ప్రపంచానికి చాటడానికి నూతన విగ్రహాన్ని పార్టీ శ్రేణులు ఏర్పాటు చేశాయి. ఈ నూతన విగ్రహాన్ని శుక్రవారం టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకష్ణుడు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి, టిడిపి జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు హాజరై ప్రారంభించనున్నారు.

హనుమంత వాహనంపై ఊరేగిన వేణు గోపాలుడు



ప్రజాశక్తి-కార్వేటినగరం: కార్వేటినగరంలోని వేణుగోపాల స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్స వాల్లో భాగంగా 6వరోజు గురువారం ఉదయం హనుమంత వాహనంపై, రాత్రి గజవాహనంపై స్వామివారు పురవీధుల్లో విహరిస్తూ భక్తు లను కటాక్షించారు. చెక్కభజనలు, కోలాట ప్రదర్శ నలు, భక్తజనుల గోవిందనామస్మరం, మంగళ వాయిద్యాలు, వేద ఘోష నడుమ వాహన సేవలు అంగరంగ వైభవంగా సాగాయి. వేకువజామున సుప్రభాత సేవతో స్వామి వారిని మేల్కొలిపి వైఖానస ఆగమ శాస్త్రోకంగా తోమా, అర్చన, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన, శాత్తుమొర, మొదటి గంట, బలి కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం 7.30 గంటలకు హనుమంతవాహనంపై కొలువుదీరి పురవీధుల్లో విహరిస్తూ భక్తులకు అభయమి చ్చారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి వేదపండితులు ఆలయంలో వేదమంత్రాలతో వసంతోత్సవం, ఆస్థానం నిర్వహించి పసుపు, చందనం, వం టి సుగంధ ద్రవ్యాలను చల్లారు. అనంతరం స్వామివార్లను మాడవీధుల్లో మేళతాళాల నడుమ ఊరేగించారు. అనంతరం ఆలయంలో శుద్ధి, తోమాల, రాత్రి గంట చేపట్టారు. అదే విధంగా సాయంత్రం 5.30 నుంచి 8.30 గంటల నడుమ పట్టు వస్త్ర సుగంధ భరిత పుష్పాలతో సుందరంగా అలంక రించి ఆలయ ఆవరణంలో వేద పండితులు వేదమంత్రాల నడుమ ఊంజల్ సేవా కార్యక్రమం నిర్వహించారు. టీటీడీ ఆధ్వర్యంలో అన్నమాచార్య కళామందిర్ వారు నిర్వహించిన సంగీత కచ్చేరి భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. స్వామివారికి వివిధ రకాలైన భక్తి గీతాలు భక్తులను ఎంత గానో ఆకట్టుకుంది. కార్యక్రమంలో డిప్యూటీ ఈఓ నాగరత్న, ఏఈఓ మోహన్, సూపరింటెండెంట్ రమేష్ బాబు, ఆలయ అధికారి సురేష్ కుమార్, కంకణ భట్టాచార్యులు గోపాలచారి, దశరథి, కిరణ్ భట్టచార్యులు, టిటిడి ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


31 నుంచి నారాయణవనంలో...

శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-క్యాంపస్ : నారాయణవనం శ్రీ పద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు మే 31 నుంచి జూన్ 8వ తేదీ వరకు వైభవంగా నిర్వహిస్తామని జేఈవో వీరబ్రహ్మం చెప్పారు. బ్రహ్మోత్సవాల నిర్వహణపై గురువారం సాయంత్రం నారాయణవనం ఆలయంలో ఆయన సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా జేఈవో మీడియాతో మాట్లాడుతూ శ్రీపద్మావతి అమ్మవారి జన్మస్థలమైన నారాయణవనంలో బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు. జూన్ 4న గరుడ వాహనం, 7న రథోత్సవం, కల్యాణోత్సవం జరుగుతాయని తెలిపారు. ఈ రెండు రోజుల్లో చుట్టుపక్కల ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు హాజరవుతారన్నారు. భక్తులకు ఏమాత్రం ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రోజూ ఉదయం 7.30 నుంచి 9.30 గంటల వరకు, రాత్రి 7 నుంచి 8.30 గంటల వరకు వాహనసేవలు నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని జేఈవో వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. గరుడ వాహనం, రథోత్సవం, స్వామివారి కల్యాణోత్సవానికి హాజరయ్యే భక్తుల సంఖ్యను దష్టిలో ఉంచుకుని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ రెండు రోజులు భద్రత, వైద్య సేవల ఏర్పాట్లపై ప్రత్యేక దష్టి పెట్టాలని జేఈవో ఆదేశించారు. వాహనాలు, రథం ఫిట్నెస్ పరిశీలించాలని ఆదేశించారు. ఆలయంతో పాటు పరిసరాల్లో పిచ్చిమొక్కలు తొలగించి శుభ్రం చేయాలన్నారు. గటాటోపం, ఆలయంలో రంగవల్లులు, విద్యుత్ అలంకరణలు ఆకట్టుకునేలా చేయాలన్నారు. భక్తులకు సౌకర్యంగా ఉండేలా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్వీబీసిలో బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ప్రోమోలు ప్రసారం చేయాలని వీరబ్రహ్మం చెప్పారు. ఆయన ఆలయం ఎదురుగా ఉన్న పురాతన శ్రీ ఆంజనేయస్వామి ఆలయం పక్కన ఉన్న బావిని పరిశీలించి ఇక్కడి బావి, వాటర్ ట్యాంకు శుభ్రం చేయాలని ఆదేశించారు. పుష్కరిణి లో చెత్తను తొలగించి శుభ్రం చేయాలన్నారు. టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు, దాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జేఈవో శ్రీ వీరబ్రహ్మం బ్రహ్మోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమీక్షలో ఎస్ఈ లు సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, రవాణా విభాగం జిఎం శేషారెడ్డి, పీఆర్వో డాక్టర్ రవి, డెప్యూటీ ఈవో నాగరత్న, డిఎఫ్వో శ్రీనివాస్, విజివో మనోహర్ , ఈఈ మనోహర్, డిప్యూటీఈఈ రాఘవయ్య, సీనియర్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ నర్మద, డాక్టర్ కుసుమ కుమారి పాల్గొన్నారు.

ఆక్రమణల్లో పంటకాలువ..!

- ఆయకట్టుకు అందని సాగునీరు
- అవస్థలు పడుతున్న అన్నదాత



ప్రజాశక్తి-పెళ్లకూరు: పెళ్లకూరు మండలంలోని అర్ధమాల పంచాయతీ పరిధిలోని ఎర్రగుంట గ్రామంలో ఎర్రగుంట చెరువు సుమారు 70 ఎకరాల విస్తీర్ణంతో ఉంది. చుట్టుపక్కల పంట పొలాలకు నీరు అందించే అతి పెద్ద విస్తీర్ణం కలిగిన చెరువు. అయితే ప్రస్తుతం అది భూస్వాములచే ఆక్రమణలకు గురైనందున పంట కాలువలు పూడి పోయి సుమారు 30 ఎకరాలకు సాగునీరు అందక రైతులు అవస్థలు పడుతున్నారు. ఈ విషయమై ఎర్రగుంటకు చెందిన రైతులు పలుమార్లు రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందించినా ఫలితం లేకపోయిందని, ప్రస్తుతం నాట్లు వేసుకుని నీటి పారుదల కోసం ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోతున్నారు. రెవెన్యూ అధికారులు స్పందించి పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఆక్రమణదారుల నుండి పంట కాలువలను స్వాధీనం చేసుకుని రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని ఎర్రగుంట రైతులు కోరుతున్నారు.

గోవిందరాజస్వామి ఆలయంలో

కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

ప్రజాశక్తి-తిరుపతి సిటి

తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో గురువారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. ఆలయంలో ఈ నెల 20 నుండి 25వ తేదీ వరకు బంగారు తాపడ విమాన గోపుర మహాసంప్రోక్షణ జరుగనున్న విషయం తెలిసిందే. మహాసంప్రోక్షణ ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా శ్రీ గోవిందరాజస్వామివారి సన్నిధితో పాటు ఆలయ ప్రాంగణంలోని ఇతర ఆలయాల గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుద్ధి చేశారు . అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి, పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలీ గడ్డ సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు.

ఆలయానికి పరదాలు విరాళం

తిరుపతికి చెందిన మణి ఆలయానికి మూడు పరదాలు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో రవి కుమార్, ప్రధాన అర్చకులు శ్రీనివాస దీక్షితులు, సూపరింటెండెంట్ మోహన్ రావు, టెంపుల్ ఇన్స్పెక్టర్ ధనంజయులు, అర్చక బృందం పాల్గొన్నారు.

21 నుండి ఆలయ మహాసంప్రోక్షణ

తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయ మహాసంప్రోక్షణ కార్యక్రమాలు ఈ నె 21 నుండి 25వ తేదీ వరకు జరుగనున్నాయని టిటిడి పిఆర్‌వో డాక్టరు టి.రవి ఒక ప్రకటనలో తెలిపారు. 20న సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 గంటల వరకు సేనాపతి ఉత్సవం, మత్స్యంగ్రహణం, అంకురార్పణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆలయ విమాన గోపురానికి బంగారు పూత పూసిన రాగి రేకులు అమర్చేందుకు 2021 సెప్టెంబరు 14న పనులు ప్రారంభించారు. పనులు పూర్తి కావడంతో జీర్ణోద్ధరణ, మహాసంప్రోక్షణ కార్యక్రమాల ఏర్పాట్లు చేపట్టారు.

వైఎస్సార్ విగ్రహ ఆవిష్కరణ



ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని వైఎస్సార్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఉప ముఖ్యమంత్రి కె నారాయణస్వామి, జిల్లా, స్థానిక నాయకులతో కలి సి గురువారం ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా జిల్లా జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు, ఎంపీ రెడ్డెప్ప, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయా నంద రెడ్డి, రాష్ట్ర మహిళా నాయకురాలు కపాలక్ష్మి హాజరయ్యారు. ఈ కార్యక్రమం మండల జడ్పిటిసి సభ్యులు సుకుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం అన్ని రంగాలలో అభివద్ధి చెందిందంటే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సీఎం అయ్యాకే అని గుర్తు చేశారు. కార్యక్రమం లో మండల వైఎస్సార్ రాష్ట్ర గృహ సారధుల కన్వీనర్ బట్టి సుబ్రహ్మణ్యం, మండల పార్టీ అధ్యక్షులు కామసాని పద్మనాభరెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు, డిగ్రీ కళాశాల ఛైర్మన్ బండి గోవర్ధన్ రెడ్డి, కార్వేటినగరం ఎంపీపీ లత బాలాజీ, వెదురుకుప్పం ఎంపీటీసీ రాధిక పురంధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో ఢీకొని వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-రేణిగుంట: రేణిగుంట–శ్రీకాళహస్తి రోడ్డు మార్గంలోని శివాలయం వద్ద గురువారం ఆటో ఢీకొని మురగయ్య అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన అతడిని చికిత్స నిమిత్తం తమిళనాడు వేలూరు సీఎంసీకీ తరలించారు. రేణిగుంట పోలీసులు కేసు నమోదు చేశారు.

సెల్‌ఫోన్ దొంగల అరెస్ట్



ప్రజాశక్తి-పలమనేరు: పట్టణంలో సెల్‌ఫోన్ దొంగతనాలు చేసే ముగ్గురిని అరెస్టు చేసినట్లు పలమనేరు డీఎస్పీ సుధాకర్ రెడ్డి తెలిపారు. గురువారం పోలీస్ స్టేషన్‌లో సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పలమనేరు టౌన్ జండా మఠానికి చెందిన బలరాం కుమారుడు సూరిబాబు, పాతపేట లక్ష్మీ నగర్ కాలనీ చెందిన మణి కుమారుడు యశ్వంత్ సాయి, అదే ప్రాంతానికి చెందిన హైదర్ వలీ కుమారుడు యూసఫ్, ముగ్గురూ కలిసి కొంతకాలంగా వివిధ ప్రాంతాల్లో సెల్‌ఫోన్లు దొంగతనం చేస్తున్నట్లు సమాచారం ఉందని వివరించారు. ఈనెల 14వ తేదీ పట్టణంలో గంగమ్మ జాతర సందర్భంగా సెల్‌ఫోన్ల దొంగతనం జరిగిందని కొంతమంది బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశామని తెలిపారు. దర్యాప్తులో భాగంగా చిత్తూరు జిల్లా ఎస్పీ రిషాంత్ రెడ్డి ఆదేశాల మేరకు డీఎస్పీ సుధాకర్ రెడ్డి పర్యవేక్షణలో సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సై సుబ్బారెడ్డి, క్రైమ్ సిబ్బందిని టీంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా ఇంతకు మునుపు సెల్‌ఫోన్ దొంగతనం కేసులో పట్టుబడిన బలరాం కుమారుడు సూరిబాబు ఇంట్లో తనిఖీ చేయగా ఇంట్లో 108 ఆండ్రాయిడ్ సెల్ ఫోన్లు ఉన్నట్లు గుర్తించామన్నారు. వీటి విలువ రూ.20 లక్షలు ఉంటుందని అంచనా వేశామన్నారు. వీరు ముగ్గురు బంగారుపాళ్యం, సోమల, బైరెడ్డిపల్లి, చౌడేపల్లి, పుత్తూరు, తిరుపతి, నెల్లూరు, కడప, క్రిష్ణగిరి, ధర్మపురి, కంచి, చెన్నై తదితర ప్రాంతాల్లో దొంగతనాలు చేసినట్లుగా విచారణలో ఒప్పుకున్నారన్నారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఏఎస్ఐలు దేవరాజు రెడ్డి, శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్ రవికుమార్, వేణుగోపాల్, అల్లావుద్దీన్, ప్రకాష్ నాయుడు, అశోక్, బాలాజీ, శశిధర్ లకు రివార్డ్ అందించడానికి ఎస్పీకి సిఫారసు చేయడం జరుగుతుందన్నారు. ఈ కేసును చేధించిన కింది స్థాయి సిబ్బందికి డీఎస్పీ కతజ్ఞతలు తెలిపారు.

ఈతకెళ్లి వాలంటీర్ మృతి

ప్రజాశక్తి-వి.కోట: ఈతకెళ్లి వాలంటీర్ మృతి చెందిన సంఘటన గురువారం మండలంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు.. గోనుమాకులపల్లి గ్రామ పంచాయతీ నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం (37) అదే గ్రామ సచివాలయంలో వాలంటీర్‌గా పనిచేస్తున్నాడు. వి.కోట పట్టణం అంబేద్కర్ నగర్‌లో వివాహం చేసుకుని అక్కడే గతంలో జిరాక్స్ కేంద్రం నడుపుతూ వుండేవాడు. ఈ క్రమంలో స్నేహితులతో కలిసి బసాపురంలోని వ్యవసాయ బావిలో ఈత కొట్టేందుకు వెళ్లి నీళ్లలోకి దూకి పైకి రాకపోవడంతో స్నేహితులు బంధువులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన బావి వద్దకు చేరుకున్న కు టుంబీకులు పాతాళ భేరి సాయంతో గాలించి సుబ్ర హ్మణ్యంను బయటకు తీశారు. అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. ఈ మేరకు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు ఘటనా స్థలానికి చేరుకుని మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పలమనేరుకు తరలించారు. మతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. సి ఐ ప్రసాద్ బాబు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వంతెన పైనుంచి పడి వృద్ధుడు...

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ప్రమాదవశాత్తు వంతెన పైనుంచి పడి వృద్ధుడు మృతి చెందిన సంఘటన గురువారం మండలంలోని ఊటువంక గ్రామం ఎక్స్‌ప్రెస్ హైవే వద్ద చోటు చేసుకుంది. హెడ్ కానిస్టేబుల్ గజేంద్ర ఇచ్చిన సమాచారం ప్రకారం బంగారుపాళ్యం మండలం నల్లంగాడు గ్రామానికి చెందిన దొరస్వామి కుమారుడు ప్రసాద్ బాబు (55) బుధవారం రాత్రి అత్తగారిల్లు ఊటువంక గ్రామానికి వెళ్ళాడు. గురువారం ఉదయం సమీపంలోని ఎక్స్‌ప్రెస్ హైవే పనులు చేపడుతుండగా ప్రమాదవశాత్తు వంతెన పైనుంచి పడి మృతి చెందాడు. శవ పరీక్ష నిమిత్తం బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి...

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలోని కొళత్తూరు గ్రామానికి చెందిన కష్ణప్ప కుమారుడు మునిరాజ (45) కుటుంబ కలహాలతో అనుమానాస్పద స్థితిలో చెట్టుకి ఉరివేసు కుని మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై శ్రీనివాసులు వివరాల మేరకు.. మునిరాజుకు ఇద్దరు భార్యలు. మొదటి భార్య మునివెంకటమ్మ, ఆమె కొడుకు మోహన్, పెళ్ళైన సంవత్సరంలోనే వేరుగా ఉన్నారు. కొళత్తూరు గ్రామానికి చెందిన మరొకరిని పెళ్లి చేసుకున్నాడు. ఆమెకు ఒక కుమారుడు మల్లి కార్జున జన్మించాడు. బుధవారం రాత్రి తాగిన మై కంలో ఇంటికి వచ్చి ద్విచక్ర వాహనం విషయంలో గొడవపడి బయటకు వెళ్లినట్లు, తెల్లవారే సరికి త ను కట్టుకున్న లుంగీతోనే ఉరివేసుకొని అను మానాస్పద స్థితిలో మృతి చెంది నట్లు తెలిపారు. మృతుని తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

ఎంపీడీఓగా ప్రసాద్

ప్రజాశక్తి-విజయపురం: ఎంపీడీఓగా ప్రసాద్ గురు వారం మండల పరిషత్ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. చిత్తూరు జడ్పీ కార్యాల యంలో ఏవోగా విధులు నిర్వహిస్తూ ఆయన విజ యపురం పూర్తి అదనపు బాధ్యతలతో ఎంపీడీఓగా విధులు నిర్వహించుచు న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీల అభివద్ధికి కృషి చేస్తామన్నారు.